# తొలిసాక్షి
DIGITAL
తెలుగు దిన పత్రిక
www.tolisakshi.com
ఎడిటర్: కున్‌రెడ్డి బాలకోటి రెడ్డి




**పశ్చిమబెంగాల్ ఎన్నికలు.. ఒంటిగంట వరకూ పోలింగ్ శాతం ఎంతంటే..**

2 లో..


నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.tolisakshi.com | గురువారం 30, ఏప్రిల్ 2026 | సంపుటి :1 సంచిక : 197 | పేజీలు : 4 , వెల.2.00






## తెలంగాణ పదో తరగతి ఫలితాల విడుదల

హైదరాబాద్,
తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధిం చగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందా రు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది. పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత ూూజ =జుూఖుూ అని టైప్ చేసి హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు.

### మే 4న ఐదు రాష్ట్రాల్లో

# గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాం



- పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు
- ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు
- ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటు న్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటు న్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనా లని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు రాష్ట్రాలలో బీజేపీ గెలిచి హాట్రిక్ సాధించను ందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హోర్దోయిలో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బెం గాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావించారు.

వార్త 2లో



## ఏఐతో మన ఉనికికే ముప్పు పొంచి ఉంది.. ఎలాన్ మస్క్ హెచ్చరిక

ఓపెన్ ఏఐ సంస్థపై టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ వేసిన కేసుకు సంబంధించి మంగళవారం అమెరికా కోర్టులో విచారణ ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న ఈ కేసులో తొలి రోజు విచారణకు హాజరైన మస్క్ ఓపెన్ ఏఐ సంస్థపై పలు ఆరోపణలు చేశారు.

2

### టీఆర్ఎస్ పేరుపైనే కవిత పార్టీ పెట్టడం

# హాస్యాస్పదం: కోమటిరెడ్డి



టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. కన్న తండ్రికే విలువ ఇవ్వని మనిషి.. ప్రజలకు 'అమ్మ' ఎలా అవుతుందని ప్రశ్నించారు.

వార్త 2లో

### ఎన్నికలు ఎప్పుడు జరిగినా

# అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

- ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారు
- దేశం మొత్తం ఆయనవైపు చూస్తోంది
- బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోంది
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయం
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



వార్త 2లో



2

## హయత్‌నగర్‌లో ఉద్రిక్తత... అక్రమ కట్టడాలు కూల్చివేత



2

## ఒపెక్ నుంచి యూఏఈ ఔట్.. భారత్‌కు లాభమేనా..

అతిపెద్ద చమురు ఉత్పత్తి కూటమి అయిన ఒపెక్ నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బయటకు రాబోతోంది. మే 1వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రాబోతున్నట్టు యూఏఈ ప్రకటించింది.



2

## మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు: కోదండరాం

### గత ప్రభుత్వంలో తప్పులు

# జరగలేదని అనడం లేదు: కెటిఆర్

హైదరాబాద్:

దెబ్బమీద దెబ్బ తగిలితే పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం రావడం సహజమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతుల గురించి సిఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌లు, డైలాగ్‌లు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. రైతుల మీద ప్రేమ ఉంటే 'రైతు భరోసా'ను వాయిదాలుగా ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు.



# ఏఐతో మన ఉనికికే ముప్పు పొంచి ఉంది.. ఎలాన్ మస్క్ హెచ్చరిక

ఇంటర్నెట్ డెస్క్: (తొలిసాక్షి)

ఓపెన్ ఏఐ సంస్థపై టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ వేసిన కేసుకు సంబంధించి మంగళవారం అమెరికా కోర్టులో విచారణ ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న ఈ కేసులో తొలి రోజు విచారణకు హాజరైన మస్క్ ఓపెన్ ఏఐ సంస్థపై పలు ఆరోపణలు చేశారు. లాభాపేక్ష రహితంగా ఉంటామంటూ సంస్థ ఏర్పాటైన తొలినాళ్లల్లో తనకు ఇచ్చిన మాటను తప్పారని ఆరోపించారు. సంస్థ ప్రస్తుతం ధనార్జనే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు.లాభాలే లక్ష్యంగా ఏఐ సంస్థలు ఉండకూడదనే ఉద్దేశంతోనే తాను ఓపెన్ ఏఐ ఏర్పాటుకు సహకరించానని మస్క్ చెప్పుకొచ్చారు. ఏఐ విషయంలో గూగుల్‌కు పోటీగా ఒక లాభాపేక్ష రహిత సంస్థ ఉండాలని భావించి తాను శామ్ ఆల్ట్‌మన్‌తో (ఓపెన్ ఏఐ ప్రస్తుత సీఈఓ) చేతులు కలిపానని అన్నారు.'కావాలనుకుంటే నేనే ఒక కార్పొరెట్ ఏఐ సంస్థను ఏర్పాటు చేసి ఉండే వాడిని. కానీ నేను అలా చేయదలుచుకోలేదు. వాస్తవానికి చిన్న స్థాయిలో ఫర్-ప్రాఫిట్ సంస్థ ఏర్పాటుకు వ్యతిరేకమేమీ కాదు. కానీ తోక కుక్కను ఊపే స్థాయిలో పరిస్థితి దిగజారకూడదు. లాభాపేక్ష ఉన్న సంస్థగా ఓపెన్ ఏఐ మారడమంటే నా పెట్టుబడులను తప్పుదారి పట్టించినట్టే. టర్మినేటర్ సినిమాల్లోలా ఏఐ వల్ల మానవాళి భవిష్యత్తు చీకటి కాకూడదు. ఆశాజనక మార్గంలో మనం ముందుకు వెళ్లాలి' అని మస్క్ చెప్పుకొచ్చారు.ఏఐ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందని మస్క్ అన్నారు. మరికొన్నేళ్లల్లో మానవ మేధను కృత్రిమే మేధ అధిగమిస్తుందని కూడా చెప్పారు. ఏఐ విషయంలో తాను ఆందోళనతో ఉన్నానని, ఈ భయాలు తనకు ఎప్పటి నుంచో ఉన్నాయని తెలిపారు.2015లో గూగుల్ వ్యవస్థాపకులు లారీ పేజ్‌తో ఒక చర్చా కార్యక్రమంలో మస్క్ పాల్గొన్నారు. ఏఐ భవితవ్యంపై పేజ్ అభిప్రాయాలతో మస్క్ చర్చ సందర్భంగా విభేదించారు. ఏఐతో మానవాళి అంతమైపోతుందని కూడా హెచ్చరించారు. అయితే మస్క్ వాదనలను పేజ్ కొట్టిపారేశారు. కృత్రిమ మేధపై మస్క్ అనవసర అనుమానాలు పెంచుకున్నారని అభిప్రాయపడ్డారు. అయితే, 2015 నాటి చర్చే తనకు లాభాపేక్ష రహిత ఏఐ సంస్థను నెలకొల్పాలన్న ఆలోచనను కలిగించిందని కూడా మస్క్ తాజాగా కోర్టు విచారణలో చెప్పారు.మస్క్, శామ్ ఆల్ట్‌మన్, మరికొందరు కలిసి 2015లో ఓపెన్ ఏఐని లాభాపేక్ష రహిత సంస్థగా ఏర్పాటు చేశారు. అయితే, 2018లో మస్క్ సంస్థ బోర్డు నుంచి తప్పుకున్నారు. ఆ తరువాత ఏఐపై పరిశోధన కోసం పెట్టుబడులను ఆకర్షించేందుకు ఓపెన్ ఏఐ 2019లో ఒక అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. ఇందులోని పెట్టుబడులపై వచ్చే లాభాలపై పరిమితి విధించింది. పరిమితికి మించిన లాభాలన్నీ లాభాపేక్ష రహిత మాతృసంస్థకు చెందుతాయని పేర్కొంది. అయితే, ఈ మార్పులపై సందేహాలను వ్యక్తం చేస్తూ మస్క్ కోర్టుకెక్కారు.

# మే 4న ఐదు రాష్ట్రాల్లో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాం

## పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు

## ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు

## ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతం

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

హర్దోయీ: (తొలిసాక్షి)

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు రాష్ట్రాలలో బీజేపీ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హార్దోయిలో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావించారు. 'బెంగాల్‌లో ప్రస్తుతం రెండో విడత పోలింగ్ జరుగుతోంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్టు తెలుస్తోంది. మొదటి విడతలో మాదిరిగానే ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దాల్లో ఎవరూ ఊహించని విధంగా భయరహిత వాతావరణంలో ఓటింగ్ జరుగుతోంది. ఓటింగ్ ముగియడానికి మరికొద్ది గంటలే ఉన్నాయి. ప్రజలు ఇదే ఉత్సాహంతో ప్రజాస్వామ్య పండుగలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాను' అని మోదీ అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఫలితాలతో అభివృద్ధి భారత్ సంకల్పానికి మరింత బలం చేకూరనుందని చెప్పారు.

# ఒపెక్ నుంచి యూఏఈ ఔట్.. భారత్‌కు లాభమేనా..

ఇంటర్నెట్ డెస్క్: (తొలిసాక్షి)

అతిపెద్ద చమురు ఉత్పత్తి కూటమి అయిన ఒపెక్ నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బయటకు రాబోతోంది. మే 1వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రాబోతున్నట్టు యూఏఈ ప్రకటించింది. ఒపెక్ నుంచి బయటకు రావాలనే యూఏఈ నిర్ణయం వల్ల చమురు ఉత్పత్తుల్లో, ధరల్లో గణనీయమైన మార్పులు వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. యూఏఈ నిర్ణయం వల్ల భారతదేశం బాగా లాభపడబోతున్నట్టు నిపుణులు అంచనా వేస్తున్నారు.భారతదేశం ముడి చమురు కోసం పూర్తిగా దిగుమతుల పైనే ఆధారపడుతుంది. ఇంధన భద్రత, చమురు ధరలను నియంత్రించడం కోసం ఉత్పత్తిని పెంచాలని చాలా కాలంగా ఒపెక్ దేశాలను భారత్ కోరుతోంది. అయితే సౌదీ నేతృత్వంలోని ఒపెక్ అందుకు సానుకూలంగా స్పందించడం లేదు. అయితే ఒపెక్ నుంచి స్వేచ్ఛ లభించడంతో యూఏఈ ఇకపై చమురును భారీగా ఉత్పత్తి చేయగలుగుతుంది . ప్రస్తుతం భారత ముడి చమురు అవసరాల్లో దాదాపు పది శాతం యూఏఈ నుంచి దిగుమతి అవుతున్నాయి. ఒపెక్ నియంత్రణ లేకపోడంతో భవిష్యత్తులో యూఏఈ నుంచి భారత్‌కు దిగుమతులు భారీగా పెరగవచ్చు. దీని వల్ల చమురు ధరలు తగ్గుతాయి. సరఫరా మెరుగుపడుతుంది. గల్ఫ్ దేశాలన్నింటిలోనూ యూఏఈతోనే భారత్‌కు స్నేహబంధం ఎక్కువ. భారత్‌లో యూఏఈ భారీగా పెట్టుబడులు కూడా పెట్టింది. కాబట్టి యూఏఈ నుంచి చమురు దిగుమతులు భవిష్యత్తులో భారీగా పెరిగే అవకాశాలు కనబడుతు న్నాయి.ఒపెక్ నుంచి యూఏఈ వైదొలగడం వల్ల పడే ప్రభావం ప్రస్తుతానికి పెద్దగా ఉండదు . హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకున్న తర్వాత పూర్తి స్పష్టత వస్తుంది. హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకున్న తర్వాత ప్రపంచ సరఫరాలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. ఒపెక్ నియంత్రణ లేకపోవడం వల్ల యూఏఈ భారీగా చమురు ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చమురు ధరలు భారీగా దిగి వచ్చే అవకాశం ఉంటుంది.

# ఎన్నికలు ఎప్పుడు జరిగినా అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

## ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారు

## దేశం మొత్తం ఆయనవైపు చూస్తోంది

## బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోంది

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయం

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

నిజామాబాద్, (తొలిసాక్షి)

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబాద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నారు. మంచి నమూనాతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని.. ఏడాది కాలంలో 4 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.

# పశ్చిమబెంగాల్ ఎన్నికలు.. ఒంటిగంట వరకూ పోలింగ్ శాతం ఎంతంటే..





కోల్‌కతా (తొలిసాక్షి)

: బుధవారం పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో రెండో దశ పోలింగ్ జరుగుతోంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు భారీ స్థాయిలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. దాంతో మధ్యాహ్నం ఒంటి గంటకే 61.11 శాతం పోలింగ్ నమోదైంది. హావ్‌డా ఉత్తర్‌లో 63.16 శాతం ఓటింగ్ రికార్డయింది. బారక్‌పుర్‌లో 61 శాతం మందికిపైగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డైమండ్ హార్బర్, భవానీపుర్, సందేశ్‌ఖాలీ, దమ్‌దమ్‌లోనూ 50 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.

# టీఆర్ఎస్ పేరుపైనే కవిత పార్టీ పెట్టడం హాస్యాస్పదం: కోమటిరెడ్డి

యాదాద్రి, (తొలిసాక్షి)

టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. కన్న తండ్రికే విలువ ఇవ్వని మనిషి.. ప్రజలకు 'అమ్మ' ఎలా అవుతుందని ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని.. కేసు పూర్తి కాలేదని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడమంటే పాన్ షాప్ పెట్టేంత సులువైందన్నారు.

## మంత్రి పదవిపై ...

మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.



# మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు: కోదండరాం

హైదరాబాద్, (తొలిసాక్షి)

కాంగ్రెస్ పార్టీ తనకు మంత్రి పదవి ఇస్తానని చెప్పలేదని.. తాను అడగలేదని ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. 'మేము ప్రభుత్వ పదవులు, నామినేటెడ్ పోస్టులు కావాలని అడుగుతున్నాం.



ఈసారి మా పార్టీ నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని నమ్ముతున్నాం' అని అన్నారు. 'గత ప్రభుత్వంలో ఎవరినైనా కలవాలంటే భయపడే పరిస్థితి ఉండేది. ఇంట్లోనే ఫోన్ పెట్టి, జాగ్రత్తగా రమ్మని చెప్పేవాళ్లు. భయం అంటే ఏంటో గత ప్రభుత్వం చూపించింది' అని విమర్శించారు.అమరుల స్ఫూర్తి యాత్రకు కూడా పర్మిషన్ ఇవ్వలేదని కోదండరాం గుర్తు చేశారు. ప్రజల నుంచి దూరంగా ఉంటే ఏ పార్టీ అయినా బతకదని, అందుకే కేసీఆర్ ఇప్పుడు బయటకు వస్తున్నారని అన్నారు. 'మేం సరిగ్గానే ఉన్నాం. ప్రజలే మారాలని కేసీఆర్ ఆలోచిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. కుటుంబ లోపాలను కవిత బయటపెడుతున్నారని అన్నారు. పార్టీ అంటే కుటుంబమే అని కవిత చెప్పకుండానే చెబుతున్నట్లు ఉందని అన్నారు. ఓట్లు, సీట్లు కావాలంటే పార్టీని వేరేలా నడపాలని.. తాము మార్పు కోసమే పార్టీని నడుపుతున్నామని స్పష్టం చేశారు. అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా ఉండలేమని, ఈసారి కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. ముందు నుంచే నియోజకవర్గాలను ఎంచుకుని పని చేస్తామన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉండాలని కోరుకుంటున్నట్లు కోదండరాం తెలిపారు.

# హయత్ నగర్ లో ఉద్రిక్తత... అక్రమ కట్టడాలు కూల్చివేత

హైదరాబాద్:



రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంట్లూరులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కుంట్లూరులో ప్రజయ్ గుల్మహార్ గ్రేటెడ్ కమిటీలో రోడ్డు కబ్జా చేసి నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చేశారు. ప్రజయ్ గుల్మహార్ గ్రేటెడ్ కమిటీలో రోడ్డు కబ్జా చేశారంటూ బాధితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు అక్కడికి చేరుకొని అక్రమ కట్టడాలను కూల్చివేస్తుండగా గ్రేటెడ్ కమ్యూనిటీ కాలనీవాసులు అడ్డుకున్నారు. ఎలాగైనా కూల్చి వేస్తామంటూ హైడ్రా అధికారులు భీష్మించుకొని కూర్చోవడంతో రెండు గంటల పాటు హై డ్రామా చోటుచేసుకుంది. పోలీసులు భారీగా చేరుకొని కాలనీ వాసులను బయటకు పంపించారు. వెంటనే హైడ్రా సిబ్బంది బుల్డోజర్లతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు.

# ఎస్ఎస్సి ఫలితాలలో నల్లమల విద్యార్థిని ప్రతిభ

**అచ్చంపేట, ఏప్రిల్ 30 తొలిసాక్షి:**



బుధవారం విడుదలైన ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలలో నల్లమల్ల విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన దెంది చంద్రపాల్ రెడ్డి కుమార్తె దెంది నందన రెడ్డి హైదరాబాదులోని ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తుంది. 600 మార్కులు గాను 585 మార్కులు సాధించడంతో గ్రామస్తులతో పాటు నల్లమల్ల ప్రాంత ప్రజలు అభినందనలు తెలిపారు. మునుముందు విద్యలో మరింత ప్రతిభ కనబరిచి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# పది ఫలితాలలో ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ విద్యాసంస్థల ప్రభంజనం










**నల్లగొండ, ఏప్రిల్ 29(తొలిసాక్షి):**

నేడు తెలంగాణ ప్రభుత్వ ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన 10 ఫలితాలలో యస్ఆర్ విద్యాసంస్థలు 600 మార్కులకు గాను 589 ,588, 586, 585, వంటి మార్కులతో పాటు నల్లగొండ పట్టణంలోని ఎస్సార్ ప్రైమ్ స్కూల్ విద్యార్థి ప్రణీత్ 573 , చర్విత, తేజస్విని 570, మన్విత 562 మార్కులతో పాటు 550కి పైగా 11 మంది విద్యార్థులు, 500 కు పైగా 48 మంది విద్యార్థులు అత్యున్నత ప్రతిభను కనబరిచారు. పాఠశాలలోని పరీక్ష కి హాజరైన అందరూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం గర్వ కారణం అని నల్లగొండ యస్ఆర్ విద్య సంస్థల జోనల్ ఇంచార్జ్ దోనాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అదే విధంగా విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ ఏ. సంతోష్ రెడ్డి, సి ఈ ఓ సురేందర్ రెడ్డి,సి జెడ్ ఐ మనోజ్ , ప్రిన్సిపల్ రూప, డీన్ డి ఎన్ ఆర్ లు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# వాడ వాడలా మేడే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి



**నల్లగొండ, ఏప్రిల్ 29(తొలిసాక్షి):**

మే 1 నుండి నిర్వహించే మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్ కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. బుధవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ వద్ద 140వ మేడే పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కై కార్మికులు నిరసనలు, ఆందోళనలు చేపట్టారన్నారు. పెట్టుబడిదారీ వర్గం ఈ శాంతియుత ప్రదర్శనలపై కాల్పులు జరిపిందని ఆరుగురు కార్మికులు తూటాలకు బలయ్యారని అన్నారు. అనేకమంది నాయకులను ఉరితీసారని, కేసులు పెట్టారని, తీవ్ర అణచివేతకు పాల్పడి జైలు శిక్షలు విధించారనీ అన్నారు. ఈ కార్మికుల బలిదానాలు, రక్త తర్పణల తో మేడే చరిత్రలో నిలిచిపోయిందన్నారు. నాటి నుండి నేటి వరకు మేడేను కార్మిక వర్గం ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం మే డే పోరాట స్ఫూర్తితో ఐక్యంగా సమరశీల ఉద్యమాలు కొనసాగించాలనీ తెలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పి వై యల్ జిల్లా కార్యదర్శి బి.వి చారి, ఐ ఎఫ్ టీ యు నాయకులు రావుల వీరేష్, దాసరి నర్సింహా, భవన నిర్మాణ సంఘం పట్టణ కార్యదర్శి తాలుక వెంకన్న, అక్కినపల్లి అంజి, పల్లా వెంకట్ రెడ్డి, సతీష్, తీగల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో న్యూస్ పాఠశాల ఘన విజయం

**నల్లగొండ, ఏప్రిల్ 29(తొలిసాక్షి):**

నల్లగొండ పట్టణంలోని న్యూస్ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారని పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి అన్నారు. పాఠశాల విద్యార్థి ఎస్. వర్షిత్ రెడ్డి 589 మార్కులతో మొదటి స్థానంలో నిలిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. అదేవిధంగా ఎన్. లోకేష్ (583), ఏ. దీపిక (582), కే. సుశాంత్ (579), ఆర్. జానారెడ్డి, ఎస్. సాయి తేజస్విని (578) వంటి విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. అలాగే ఇతర విద్యార్థులు 576, 574, 573, 571 మార్కులు సాధించారు. మొత్తం 89 మంది విద్యార్థుల్లో 63 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. అంతేకాకుండా పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించడం మరో గర్వకారణంగా నిలిచిందన్నారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పాఠశాల చైర్మన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ గంట్ల పద్మ, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, అలుగుబెల్లి స్పందన, ఫాతిమా, శైలజ, పర్వత్ రెడ్డి, నగేష్, జగన్ రెడ్డి, లక్ష్మణ్, భీష్మ చారి, కార్తీక్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రోగికి కొత్త జీవితం అందించిన మలక్‌పేట్ యశోదా వైద్యులు

- లివర్ క్యాన్సర్ కు అత్యాధునిక చికిత్స
- ట్యూమర్ మార్కర్ టెస్టుల ద్వారా వ్యాధి గుర్తింపు
- డాక్టర్ రోహిత్ రెడ్డి

**నల్లగొండ, ఏప్రిల్ 29(తొలిసాక్షి):**

లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 60 ఏళ్ల పురుష రోగికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక మినిమల్ ఇన్వేసివ్ చికిత్స ద్వారా విజయవంతంగా చికిత్స అందించి పునర్జన్మ కల్పించారని రోగి బంధువులు తెలిపారు. అత్యాధునిక చికిత్స అందించిన సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర లు మాట్లాడుతూ హెపటోసెల్యులార్ కార్సినోమా ( హెచ్ సి సి), సాధారణంగా లివర్ క్యాన్సర్‌గా పిలవబడే ఈ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది,వేగంగా ప్రగతిచెందే క్యాన్సర్లలో ఒకటి. ఇది సాధారణంగా క్రానిక్ లివర్ డిసీజ్ (సీ ఎల్ డి ) ఉన్నవారిలో అభివృద్ధి చెందుతుందన్నారు. హెపటైటిస్, ఫ్యాటీ లివర్, మద్యం సేవనం వల్ల కలిగే లివర్ నష్టం, సిరోసిస్ వంటి కారణాల వల్ల ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇది ప్రారంభ దశల్లో పెద్దగా లక్షణాలు చూపించదు. బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, అలసట, కడుపులో నొప్పి లేదా వాపు, పసుపు వంటి లక్షణాలు




కనిపించే సమయానికి వ్యాధి ఇప్పటికే ముందడుగు వేసి ఉంటుందన్నారు. దీంతో చాలా కేసులు ఆలస్యంగా గుర్తించబడుతూ చికిత్స క్లిష్టంగా మారుతుందన్నారు. హై రిస్క్ వ్యక్తుల్లో క్రమం తప్పకుండా స్క్రీనింగ్, సమయానుకూల పరీక్షలు, ట్యూమర్ మార్కర్ టెస్టులు చేయడం ద్వారా వ్యాధిని తొందరగా గుర్తించడం సాధ్యమవుతుందన్నారు. ఆధునిక వైద్య సాంకేతికతతో ట్రాన్స్ ఆర్టీరియల్ కీమోఎంబోలైజేషన్ వంటి మినిమల్ ఇన్వేసివ్ చికిత్సలు, మల్టీడిసిప్లినరీ వైద్య సేవలతో క్లిష్టమైన కేసుల్లో కూడా మంచి ఫలితాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో, లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 60 ఏళ్ల పురుష రోగికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక మినిమల్ ఇన్వేసివ్ చికిత్స ద్వారా విజయవంతంగా చికిత్స అందించమని తెలిపారు. ఈ రోగి క్రానిక్ లివర్ డిసీజ్, టైప్-2 డయాబెటిస్, హైపర్‌టెన్షన్ వంటి సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చాడని వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించి, టార్గెటెడ్ థెరపీ అయిన టీ ఏ సీ ఈ చేయాలని నిర్ణయించారు. డా. రోహిత్ రెడ్డి ఎల్ (కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్) పర్యవేక్షణలో, డా. సంకేత్ కులకర్ణి (కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్) నేతృత్వంలో ప్రక్రియను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఆసుపత్రుల్లో అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, సమగ్ర చికిత్స విధానాలతో క్లిష్టమైన క్యాన్సర్ కేసులను విజయవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. సమయానికి సరైన నిర్ధారణ, ఆధునిక చికిత్సా విధానాలు, వైద్య బృందాల సమన్వయం ద్వారా రోగులకు మెరుగైన జీవన నాణ్యతను అందించడం తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా అత్యుత్తమ వైద్య సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకోసం ఎ. వాసుకిరణ్ రెడ్డి 97057 71230 / 99499 98378 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# సాదాబైనామా పక్రియ వేగవంతం చేయాలి - ఆర్డిఓ వెంకటేశ్వర్లు



**మాడుగులపల్లి, ఏప్రిల్ 29( తొలిసాక్షి ):**

పెండింగ్ లో ఉన్న సాదా బైనామా పరిష్కారంతోపాటు ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మాడ్గులపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి ఇప్పటివరకు పరిష్కారానికి రాని సాదా బైనామా ఫైళ్లను తక్షణమేపరిష్కరించాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు జాబితా సవరణ ముసాయిదా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని ప్రత్యేక ప్రణాళికతో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ఫ్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు రెవెన్యూ పరమైన సేవలను అందించేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయబ్ తహశీల్దార్ కత్తుల సైదులు, ఆర్ఐ లు సత్యనారాయణ శ్యామ్ సీనియర్ అసిస్టెంట్ రమణశ్రీ, జూనియర్ అసిస్టెంట్లు జానయ్య, ఉపేందర్, చంద్రమౌళి, కంప్యూటర్ ఆపరేటర్ రవితేజ, ధరణి ఆపరేటర్ షబానా, గ్రామ పరిపాలన అధికారులు రవి, ప్రశాంత్, శ్రీనివాస్, ఇసాక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రోమో రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నల్లగొండ, ఏప్రిల్ 29(తొలిసాక్షి):**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడంలో భాగంగా సొసైటీ ఫర్ తెలంగాణ రన్ ఆధ్వర్యంలో మే 3 న నల్లగొండ లోని ఎన్జీ కళాశాల వద్ద ఉదయం 6 గంటలకు నల్లగొండ ప్రోమో రన్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సొసైటీ ఫర్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మగ్గారి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం ఆయన సొసైటీ ఫర్ తెలంగాణ రన్ ఈసీ మెంబర్ రాఘవ్, జిల్లా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు ప్రసాద్, డాక్టర్ పుల్లారావు లతో కలిసి జిల్లా




కలెక్టర్ బి చంద్రశేఖర్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలిసి ఈనెల మే 3న నిర్వహించనున్న ప్రోమో రన్ కు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. రాష్ట్రంలోని 10 జిల్లాలలో తెలంగాణ రన్ పేరున 2కె, 5 కే రన్ లను నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ రన్ ద్వారా సొసైటీలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయడం, తెలంగాణ స్ఫూర్తిని కల్పించేందుకుగాను ఈ రన్ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. మే 3 న ఉదయం 6 గంటలకు జిల్లా కలెక్టర్ నల్గొండ ప్రోమో రన్ ను ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు.

# పది ఫలితాలలో బీసీ వెల్ఫేర్ విద్యార్థుల విజయకేతనం




**నల్లగొండ, ఏప్రిల్ 29(తొలిసాక్షి):**

2025-26 ఎస్ ఎస్ సీ ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఫలితాలలో బీసీ వెల్ఫేర్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. బీసీ వెల్ఫేర్ లో చదువుతున్న 320 మంది విద్యార్థులకు గాను వారిలో 319 మంది ఉత్తీర్ణులయ్యారు. ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరు కావడం వల్ల విఫలమయ్యాడు. నలగొండ బీసీ ఏ హాస్టల్లో చదువుతున్న విద్యార్థి సిహెచ్ .కార్తీక్ (587), చండూర్ బీసీ హాస్టల్లో చదువుతున్న విద్యార్థి ఎన్.కుమార స్వామి (571), మిర్యాలగూడ బీసీ హాస్టల్లో చదువుతున్న జి .సాయి చరణ్ రెడ్డి (566), త్రిపురారం మండల కేంద్రంలో ని హాస్టల్లో చదువుతున్న విద్యార్థి లు ఆర్ మెగహనా (566), 5.ఎస్.మనోజ్ (565) 99.68%. ఉత్తీర్ణత సాధించినరని బీసీ సంక్షేమ శాఖ అధికారి సంజీవయ్య తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి అదే విధంగా సంక్షేమ వసతి గృహ అధికారులను అభినందించారు. విద్యార్థులు విజయ్ స్ఫూర్తితో పై చదువులు ఉత్తీర్ణత సాధించి పేరు ప్రతిష్ట తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ హాస్టల్లో చదువుతూ 99% ఉత్తీర్ణత సాధించడం చాలా అభినందనీయమని ప్రైవేటు విద్యా సంస్థల కంటే ప్రభుత్వ విద్యాలయాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు.

# పది ఫలితాలలో సాందీప్ పాఠశాల విద్యార్థుల విజయకేతనం

**నల్లగొండ, ఏప్రిల్ 29(తొలిసాక్షి):**



రాష్ట్ర విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన పది ఫలితాలలో నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డు లో ఉన్న సాందీప్ పాఠశాల విద్యార్థులు 100కు 100% ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగురవేశారు. వై.మధు శ్రీ 576, మార్కులతో పాఠశాలలో మొదటి స్థానం నిలిచిందని పాఠశాల వ్యవస్థాపకులు, చైర్మన్ గానూతల సత్యనారాయణరెడ్డి తెలిపారు. మొత్తం విద్యార్థులలో 500 పైగా మార్కులను 25 మంది విద్యార్థులు సాధించార న్నారు.విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్టను మరింత పెంచారని పేర్కొన్నారు. పాఠశాలలో భోదిస్తున్న సాణ్యమైన విద్య, అనుభజ్ఞులైన ఉపాధ్యాయులు, క్రమశిక్షణ, ప్రత్యేక శిక్షణా తరగతులు ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాలను తల్లితండ్రులను వారు అభినందించారు.

తొలిసాక్షి
DIGITAL
www.tolisakshi.com
తెలుగు దిన పత్రిక
ఎడిటర్: కున్‌రెడ్డి బాలకోటి రెడ్డి

# దళారులకు అడ్డాగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- అధిక తూకంతో రైతులను నిలువు దోపిడి
- బిఆర్ఎస్ నేత నిమ్మల నవీన్ రెడ్డి



**మాడుగులపల్లి, ఏప్రిల్ 29( తొలిసాక్షి):**

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలు దళారులకు అడ్డగా మారి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం మాడ్గులపల్లి మండలం సీత్యా తండా గ్రామపంచాయతీలో వేములపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు దళారులకు అడ్డగా మారాయని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బస్తాకు 40 కిలోల 700 గ్రాములు మాత్రమే తూకం వేయాల్సి ఉండగా క్షేత్రస్థాయిలో బస్తాకు 42 కిలోలు తూకం వేస్తూ గిరిజన రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. ధాన్యం కొలుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యా లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని నెలల తరబడి దాన్యం పోసినప్పటికీ కాంటాలు వేయకపోవడంతో, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎగుమతి చేసేందుకు అవసరమైన లారీలు రాకపోవడంతో, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమను ఆదుకునే దిక్కు ఎవరు లేరని రైతులుఆవేదనచెందుతున్నారన్నారు. కాంటాలు వేసి మిల్లులకు ఎగుమతి చేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకునే సమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది మిల్లర్లు కుమ్మక్కై రైతులు నుండి బస్తాకు ఒక కేజీ ధాన్యం ఖరీదు డబ్బులను ముక్కుపిండి వసూలు చేస్తున్నారని, రైతులు గత్యంతరం లేక దిక్కుతోచని పరి స్థితులలో నగదు చెల్లించి వస్తున్నారన్నారు. రైతుల నుండి బలవంతంగా వసూలు చేస్తున్న రూపాయలు ఎవరి ఖాతాలకు వెళ్తున్నాయో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవినీతిని నిర్మూలించి, కొనుగోళ్లను వేగవంతంచేసిఎప్పటికప్పుడు మిల్లులకుఎగుమతిచేయాలని అయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండలంలోని రైతులతో సమీకరించి బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడ తామనిఆయనహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమారాణివెంకన్న,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మాడ్గుల చుక్కయ్య, బాణావత్ సతీష్, కుమార్, మంగమ్మ, సరస్వతి, రవి, సక్రం,జబ్బార్,సంతోష్,సతారములు,కాసుల రమణ, వల్లపుదాసు చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# నా బిడ్డ భవిష్యత్తుని కాపాడండి...

మూడు సంవత్సరాల చదువు ఆగమైపోయింది..
మీ దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్న కేఎల్ఆర్ కాలేజ్ చైర్మన్ , ప్రిన్సిపాల్.

విద్యార్థిని తల్లిదండ్రులు పి.రవీందర్ విమల.





గత నెల జనవరి మాసం రెండవ తేదీ ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొండికుంట అటవీ ప్రాంతం ప్రధాన రహదారి పై కేఎల్ఆర్ కాలేజ్ విద్యార్థులు బస్సులో కాలేజ్ కి వెళ్తున్న సందర్భంగా ప్రమాదవశాత్తు బస్సు బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న విద్యార్థిని విద్యార్థులు కు తీవ్ర గాయాలయ్యాయి. విద్యార్థులు ఆహాకారాలు చేస్తున్న సమయంలో అటువైపు వెళ్తున్న ప్రయాణికులు, స్థానికులు కలిసి బస్సులో ఇరుక్కుపోయిన విద్యార్థిని విద్యార్థులను బయటకు తీసి 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇదే ప్రమాదంలో కుడి చేయి మొత్తంగా నుజ్జునుజై ఆర్తనాదాలు చేసిన మణుగూరు మేదరి బజారుకు చెందిన పేరుబోయిన స్వర్ణాంబిక డిప్లమా త్రిబుల్ ఈ విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో స్వర్గంబిక తల్లిదండ్రులైన పేరు బోయిన రవీందర్ విమలలు కలిసి కాలేజీ యాజమాన్యంతో తమ కూతురి పరిస్థితి గురించి నిలదీయడంతో,కాలేజీ చైర్మన్ నాగమణి, ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి లు తామే మెరుగైన వైద్యం చేయిస్తామని, చదువు పట్ల కూడా తామే బాధ్యతగా వహిస్తామని నమ్మబలికించి ప్రస్తుతం రెండు నెలల నుండి వైద్యం చేయించకుండా వదిలేశారని, అదే విధంగా తమ కూతురు మూడు సంవత్సరాల చదువు, పరీక్షలు రాయించకుండా చేసిన చైర్మన్ ప్రిన్సిపాల్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బుధవారం మణుగూరు అంబేద్కర్ సెంటర్లోని టిడిపి కార్యాలయంలో పేరు బోయిన రవీందర్ విమల దంపతులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తమ గో దును వెల్లబుచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేఎల్ఆర్ కాలేజ్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా నా బిడ్డ భవిష్యత్తు ఆగమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో కుడి చేయి పూర్తిగా విరిగిన మా కూతురుని చూస్తుంటే గుండె తరుక్కు పోతుందని కన్నీటి పర్యంతమ య్యారు. కాలేజ్ బస్సు ప్రమాదంలో నా కూతురు చేయి విరగడంతో ఎక్కడ మేము కేసు పెడతామో అని భయపడ్డా కాలేజీ చైర్మన్ నాగమణి మరియు ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డిలు నా బిడ్డకు మెరుగైన వైద్యం అలాగే, చదువు లో సహాయం చేస్తామని, పరీక్షలు రాయనిస్తామని చెప్పి హామీ ఇచ్చారని అన్నారు. అయితే రెండు నెలలుగా వైద్యం చేయించకుండా ఆపేసారని పేర్కొన్నారు. అదేవిధంగా ఎగ్జామ్స్ లో పరీక్షలు రాయినియ కుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నా కూతురు ఆరోగ్యంగానే ఉందని ఫేక్ సర్టిఫికెట్ సృష్టించి నా కూతురును ఎగ్జామ్ రాయకుండా చేశారని ఆగ్రహం వెలిబుచ్చారు. ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలుకు రక్షణ లేకుండా చేస్తున్న కే ఎల్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యంపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కఠిన చర్యలు తీసుకొని మా కూతురు కి న్యాయం చేయాలని పేరు బోయిన రవీందర్ విమల విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్‌కు ఎస్పీ నివాళి

విధి నిర్వహణలో నిబద్ధతకు నిలువుదోరణిగా నిలిచిన కానిస్టేబుల్ గోపాల్ సింగ్ మృతి పట్ల జిల్లా పోలీస్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ పరిధిలో ఈ నెల 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హన్వాడ పోలీస్ స్టేషన్‌కు చెందిన గోపాల్ సింగ్ (పి.సి. 612) చికిత్స పొందుతూ 28న కన్నుమూశారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయనను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, తలకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ మలక్‌పేట్‌లోని యశోద ఆసుపత్రికి మార్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన ప్రాణాలు కోల్పోయారు. బుధవారం నిర్వహించిన అంత్యక్రియలకు జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ హాజరై కోయిలకొండ మండలంలోని అమ్రియా నాయక్ తండలో గోపాల్ సింగ్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. 2002 బ్యాచ్‌కు చెందిన గోపాల్ సింగ్ క్రమశిక్షణతో విధులు నిర్వహించిన సిబ్బందిగా గుర్తింపు పొందారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె, కుమారుడు ఇంటర్ చదువుతుండగా, చిన్న కుమార్తె పదవ తరగతి చదువుతోంది. ఈ సందర్భంగా గోపాల్ సింగ్ కుటుంబానికి అవసరమైన అన్ని విధాల సహాయం అందించాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం తరఫున లభించే ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ గోపాల్ సింగ్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ గాంధీ నాయక్, కోయిలకొండ ఎస్ఐ తిరుపాజీ పాల్గొన్నారు.



# రాజుపేట పాఠశాలలో 100% ఉత్తీర్ణత

- హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు




**నల్లగొండ /తిప్పర్తి ఏప్రిల్ 29(తొలిసాక్షి):**

మండలంలోని రాజుపేట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2026 ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించి సత్తా చాటింది. ఈ సందర్భంగా రాజుపేట ఉన్నత పాఠశాల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రధానోపాధ్యాయురాలు సుశీల తన పరిపాలన దక్షతతో పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషి ఎనలేనిదని విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఆయా గ్రామాల ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు రెండు జతల యూనిఫాం మధ్యాహ్న భోజనం కల్పిస్తుందని ఈ సంవత్సరం టై షూస్ బెల్ట్ బ్యాగ్ తోపాటు ఉదయం అల్పాహారం కూడా ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. రాజుపేట పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు పరిసర గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజలు సహకరించాలని కోరారు.

# నర్సింగ్ వృత్తి పవిత్రమైనది... డా,, తుకారాం. రాథోడ్,

నర్సింగ్ వృత్తిపవిత్రమైంది. బాధ్యతతోనిర్వర్తించాలి. డా,,తుకారాం రాథోడ్ డిఎం అండ్ హెచ్వో భద్రాద్రికొత్తగూడెంజిల్లాభద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన విద్యార్థినులకు ఫేర్వెల్ ఫంక్షన్ మరియు ఏడో వ సెమిస్టర్ విద్యార్థులకు 'థ్యాంక్స్ గివింగ్'కార్యక్రమంనిర్వహించినారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డా,,తుకారాం. రాథోడ్, పాల్గొని మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని,అంకిత భావం,బాధ్యతతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని, నైపుణ్యత పెంచుకుని విదేశాలకు వెళ్ళుటకు నర్సింగ్ విద్యార్థినులు చొరవ చూపాలని ఆయన తెలియజేశారు. క్యాంపస్ సెలక్షన్స్లో ఎంపికైన యాభై నాలుగు మంది విద్యార్థులనుఆయనఅభినందించినారు. ఈ సందర్భంగా మారుతి నర్సింగ్ కళాశాలకరస్పాండెంట్ డా,,ఎస్. ఎల్. కాంతారావుమాట్లాతూ బిఎస్సీ (నర్సింగ్) కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించి,యాభై నాలుగు మందివిద్యార్థులకుఉద్యోగఅవకాశాలు కల్పించామని,కిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ నందు పదమూడు మందివిద్యార్థులుఉద్యోగాలకుఎంపికైనారు. మరియు ప్రాచి గ్లోబల్ హాస్పిటల్ హైదరాబాద్ లో పదహారు మంది విద్యార్థులు, ప్రతిమ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ఇరవైఐదుమందివిద్యార్థినులుఉద్యోగాలకుఎంపికైనట్లుతెలిపినారు. అనంతరంఉద్యోగాలకు ఎంపికైన నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మేము మారుమూల గిరిజన ప్రాంతంలోని అతి నిరుపేద కుటుంబాల నుండి వచ్చి నర్సింగ్ విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా॥ఎస్. ఎల్. కాంతారావు గారికి, కళాశాల యాజమాన్యానికి, కిమ్స్ హాస్పిటల్, ప్రాచి గ్లోబల్ హాస్పిటల్, ప్రతిమ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపినారు. ఈ డా,,ఎస్. ఎల్. కాంతారావు,డా,,బి. సుబ్బరాజు,డా,,ఎస్ఎన్. వి. రామారావు,డా,,యం. వి. కోటిరెడ్డి ,డా,,ఎ. మోహన్,డా,, ఎ. రమేష్ చంద్ర,టి. సిద్దులు,గోళ్ళ. భూపతిరావు,జి. రాజారెడ్డి,పల్లంటి. దేశప్ప,వి. కామేశ్వరరావు,మారుతి నర్సింగ్ కళాశాలవిద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మే ఒక్కటి న జరిగే బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి.

**బిఆర్ఎస్ మండల నాయకులు ఆకోజు. సునీల్ కుమార్,**

భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ సమావేశం మే ఒక్కటో వ తేదీ నాడు దుమ్ముగూడెం మండలం లక్ష్మినగరంగ్రామంలోజరగుతుందనిఈసమావేశానికిమాజీమంత్రివర్యులుపువ్వాడ. అజయ్ కుమార్,పినపాక మాజీశాసనసభ్యులురేగా. కాంతారావు,భద్రాచలం నియోజకవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ గారు,మానే. రామకృష్ణ,హాజరవుతారుభద్రాచలంమండలపార్టీనాయకులుకార్యకర్తలుఅధికసంఖ్యలోపాల్గొని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ భద్రాచలం మండలపార్టీనాయకులు ఆకోజు. సునిల్ కుమార్,ఒకప్రకటనలో కోరారు.. రానున్న పరిషత్ ఎన్నికల్లో పార్టీ ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నాలుగు వందల ఇరవై హామీలఅమలుకైప్రభుత్వవిధానాలపైపోరాడేందుకుజరిగేఈవిస్తృతస్థాయి సమావేశంలో మండల పార్టీ నాయకులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ ద్వారా కొత్త మార్కెట్లో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి ఉదయం తొమ్మిది గంటలకు ర్యాలీ ప్రారంభం అవుతుంది అధిసంఖ్యలో పార్టీ అభిమానులు. కార్యకర్తలు. నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# గిరిజన సంక్షేమ శాఖ గురుకులం విద్యార్థుల ప్రభంజనం.. ఐటిడిఏ. పిఓ. బి.రాహుల్,

గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఖమ్మం రీజియన్ లోనడపబడుతున్న పాఠశాలల విద్యార్థిని,విద్యార్థుల యొక్క పదవ తరగతి పరీక్ష ఫలితాలు నేడు విడుదల అయ్యాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం రీజియన్ లోని టి టి డబ్ల్యు యు ఆర్ జె సి భద్రాచలం,సుదిమళ్ళ,మణుగూరు,అన్నపురెడ్డిపల్లి,కొత్తగూడెం,వైరా కళాశాలలో నాలుగు వందల నలభై ఆరు మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగానాలుగువందలముప్పై. నాలుగుమందిపాసయ్యారని,పన్నెండు. మంది ఫెయిలయ్యారని, వంద శాతం వచ్చిందని,టి టి డబ్ల్యు యు ఆర్ జె సి దమ్మపేట,కే ఎస్ డి సైట్, గుండాల,ఎస్ఓఈ ఖమ్మం,టి టి డబ్ల్యు యు ఆర్ జె సి సింగరేణి, తిరుమలయపాలెం కళాశాలలో బాలురు నాలుగువందలపదమూడు మంది పరీక్షలు రాయగా నాలుగు వందలపదకొండుమందిపాసయ్యారని,ఇద్దరు ఇద్దరు ఫెయిల్అయ్యారని, వంద శాతం పర్సంటేజ్ వచ్చిందని,గ్రాండ్ టోటల్ బాలురు అభినందనలు తెలిపారు.